

సురేఖ వాళ్ళు అద్దెకుంటున్న భాగంలో గేటు దగ్గర ఓ సన్న జాజి పందిరి వుంది. సురేఖకు సన్నజాజి పూలంటే ప్రాణం. ఈ అభిరుచి ఇటీవల పెంపొందించుకొన్నది కాదు. ఒకరకంగా ఆమెకది జన్మసిద్ధమైన గుణంగా భావించవచ్చు. చిన్నప్పుడే ఒకసారి వాళ్ళ మామయ్య మిఠాయి కొనుక్కోమని సురేఖకు రూపాయి ఇస్తే రూపాయి మొత్తం సన్నజాజి పూలకు ఖర్చు చేసింది. 'నువ్వే సన్నజాజిలా వున్నావు- నీ కింక మళ్ళి సన్నజాజు లెందుకే' అని



—శ్రీమతి యం. ఉమాదేవి, ఎం. ఎ.

పరాచిక మాడాడు మామయ్య.

రత్నాకరం సురేఖను వివాహం చేసుకోవటానికి కూడా సురేఖ అందమే కారణమని అంటారు. సన్నగా తెల్లగా నాజూగ్గా వున్న సురేఖ అట్టే రత్నాకరాన్ని ఆకర్షించింది. అందుకనే తండ్రి కట్నం కానుకల విషయంలో పేచీ పెడుతున్నా, రత్నాకరం సురేఖను తప్ప మరెవ్వరినీ చేసుకోనని పట్టుపట్టాడు. దానితో వెంకట్రామయ్య మెత్తబడక తప్పలేదు. పెళ్ళి జరిగాక అప్పగింతల సమయంలో కంటతడి పెట్టుకుంటూ చెప్పాడు గోవిందం మామ రత్నా



కరంతో "చూడు బాబూ! మా అమ్మాయికి సన్నజాజి పూలంటే తగని ప్రేమ- అది అడిగినా అడగకపోయినా నీవు ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు రోజూ ఓ పూలదండ కొని తెచ్చి పెట్టేం" అని. రత్నాకరం గోవిందంమామ సూచనను అక్షరాలా అమలు పెట్టాడు. రోజూ సుల్తానుబజారు నుంచి వచ్చేటప్పుడు ఓ సన్నజాజి పూలదండ పొట్లాం కట్టించుకొని ఇంటికి వస్తూంటాడు రత్నాకరం!

బరకత్‌పురాలో అద్దెలు ఎక్కువైనా వాకిట్లో సన్నజాజి పందిరి వుందన్న కారణంగా షెహనాయ్ గారి ఇల్లు ఖాళీకాగానే అందులో ప్రవేశించాడు రత్నాకరం. షెహనాయ్ ప్రమోషన్ మీద ఢిల్లీపోతూ తన ఇంటి సంరక్షణం పూర్తిగా సురేఖకు, రత్నాకరానికి అప్పగించి మరీ పోయాడు. షెహనాయ్ చెప్పాడని కాకపోయినా సురేఖ స్వతస్సిద్ధంగా ఇంటి బాధ్యత మొత్తం నెత్తి నెత్తుకుంది. క్రోటన్సును కుండీలలో నుంచి తీసి భూమిలో నాటించింది. బెడ్‌రూం కిటికీ పక్క నైట్‌క్వీన్ వేయించింది. సన్నజాజి పందిరికి స్వయంగా పాదు తవ్వి నీళ్ళు పెట్టి గుత్తులు గుత్తులుగా పూలు పూయించింది. సన్నజాజికి ఎలా అంట్లు


## రచయితలకు మనవి

'విజయ'కు కథగాని, గేయంగాని, కార్టూన్స్ గాని, జోక్స్ గాని ఏవి పంపినా అవి ప్రచురింపబడేందుకు మాకు ఆరు నెలలు వ్యవధి యివ్వవలసిందిగా కోరుతున్నాం.

ఆరు నెలల లోపల ప్రచురింపబడనిచో రచయితలు తమ రచనలను వేరే పత్రికకు పంపుకోవచ్చు.

ప్రతి రచనతో పాటు రచయిత అది తమ స్వంత రచన అని హామీ పత్రం వ్రాయవలసి వుంటుంది. ఆ విధంగా వ్రాయబడని రచన ఎంతమాత్రం స్వీకరించలేము.


—ఎడిటర్.




తొక్కాలీ, ఎలా కత్తిరించాలీ, ఏయే ఋతువుల్లో ఏయే మోడరన్ ఎరువులు వెయ్యాలీ, ఏయే ప్రాచీన దోహద క్రియలు చేయాలీ అన్నీ సురేఖ సుశిక్షిత అయిన తోటమాలినిలా బాగా నేర్చుకుంది. తు. చ. తప్పకుండా ఆచరించింది. ఇల్లంతా సన్నజాజి పరిమళాలు నింపుకొని చూపరులకు అసూయ కలిగేటట్లు చేసుకుంది!!

అది వైశాఖంలో శుక్లపక్షంలో ఒక వెన్నెలరాత్రి. చంద్ర కిరణాలకు తడిపి విరబూచిన సన్నజాజిలా ఆరు బయట కూర్చున్నది సురేఖ ఆకాశాన్ని చూస్తూ. నలుని వద్దకు దౌత్యానికి పోతున్న రాయంచలా వున్నాడు చందమామ నీలాకాశమనే సరస్సులో!! సురేఖ మనస్సులో భావాలు అలలు అలలుగా ఉద్వేగంగా లేస్తున్నాయి. ఆమె తన దృష్టిని సన్నజాజి పందిరి వైపుకు మళ్ళించింది. ముత్యాల పందిరి వంటి సన్నజాజి తీగలలో అక్కడక్కడా రత్నాలు పొదిగినట్లు బటానీ పూలు. వున్నట్టుండి సురేఖ మనసు ఎందుకో అదోలా

అయిపోయింది. ఎందుకలా అయిందో స్పష్టంగా చెప్పడానికి ఓ కారణమంటూ ఆమెకు కన్పడ లేదు. మనస్సు ఏదోలా అయింది కాబట్టి ఎందుకలా అయిందీ అని అప్పుడామె దానికి ఉపపత్తులు వెదకడం ప్రారంభించింది. వెంటనే ఓ రెండు నిరూపణలు కూడా ఆమెకు తోచాయి. మొదటిది తమ బ్యాంక్ ఏజెంట్ భార్య మధ్యాహ్నం తమ ఇంటికి వచ్చినప్పుడు తన సన్న జాజి పందిరికి దిష్టి పెట్టింది. 'అబ్బో! బొటానికల్ గార్డెన్స్‌లోలా మీ చెట్టు విరబూస్తున్నదే' అని కూడా అంది. అంతటితో ఊరుకోలేదు. 'సాయంత్రం మా యాదమ్మ (పని పిల్ల) ను పంపిస్తానుకాని ఇన్ని పూలు పంపండి' అన్నది. 'ఆ-అదేమంత పెద్ద భాగ్యమా' అని మొగమాటాని కన్నదికాని నిజానికదే తనకు మహా భాగ్యమని ఆమెకేమితెలుసు? పైగా ఓ 'ఇన్ని' పూలు పంపండి అన్నది-ఆ 'ఇన్ని'కి నిర్వచనమేమిటి? అవధి ఎక్కడ? 'ఎన్ని' పంపితే 'ఇన్ని' అవుతుంది?? అందులోను ఏజెంట్‌గారి భార్య. పంపకపోతే ఎలా? భర్త భవిష్యత్తు ఏజెంటు రికమెండేషన్ మీదకూడా ఆధారపడి వుంటుంది. అందుకే సుమారు ఓ కిలో పూలు కోసి పొట్లాం కట్టి యాదమ్మ రాగానే ఇచ్చి పంపించింది. చిరునవ్వును ముఖానికి అంటించుకొని యాదమ్మ పోగానే ఓసారి గట్టిగా






మీరు ఒక్క గంటలోగా డ్రైక్లీనింగ్ చేయాల్సిన లిస్ట్‌లో మీ సూటు 678వది. రేపు యీవూరున్నారా లేక నాలుగు గంటల మధ్య ఒచ్చి యింటికి తీసుకెళ్ళవచ్చును!...

నిట్టూర్చి పందిరివైపు చూచింది సురేఖ. పందిరి తన్నుచూపి ఎకసెక్కెంగా నవ్వినట్లు అనిపించింది మనస్సుకు—బహుశా ఇప్పుడు మనస్సు బాగాలేక పోవడానికి అది మొదటి కారణం కావచ్చు-అయితే అదే కారణమని గట్టిగా తాను ఖాయం చేసుకోలేక పోతున్నది—ఎందుకంటే తాను ఏజెంటు భార్యకు విషాదంగా సన్నజాజి పూలు ఇవ్వలేదు. ఆమెనుండి ఏదో సహాయాన్ని ఆశించే ఇలా చేసింది కదా! అలాంటప్పుడు బాధ దేనికి??



తన భర్త ఇంకా ఇంటికి రాలేదన్న విషయం సురేఖకు గుర్తుకొచ్చింది. ఇటీవల రత్నాకరం బాగా పొద్దుపోయికాని రావడం లేదు. బ్యాంక్ డైరెక్టర్లు ఎవరో తనిఖీకి వస్తున్నారనీ, ఓవర్ టైం చెయ్యవలసి వస్తున్నదనీ సంజాయిషీ ఇచ్చుకున్నాడు రత్నాకరం. ఓవర్ టైం చేస్తే రెండింతలు

డబ్బు వస్తుంది. కాబట్టి అది కూడా బాధా హేతువు కావడానికి వీలు లేదు. మరెందుకు తన మనస్సు ఇలా అయిందీ....??

సాయంత్రం పూలు కోస్తున్నప్పుడు బటానీ తీగెలకు అల్లుకొన్న బదనికలు కొన్ని కన్పడ్డాయి. బదనిక ఒక రకమైన పరాన్నభుక్కు. క్రమంగా పందిరిని అదే ఆక్రమించుకొని పూల తీగెలను ధ్వంస

## ఓహో! అదా సంగతి?

పెద్దమనిషి :- ఏమోయ్ సర్వర్! చెట్నీ మరీ పల్చగా వుందేమిటి?

సర్వర్ :- ఏం చెయ్యడం సార్, తింటున్న వాళ్ళంతా వదిలేసిన ప్లేట్లలోనే చేతులు కడిగేస్తున్నారు...

---

"నువ్వు మొన్న గేదెను కొన్నావంట. ఎన్నిపాలు ఇస్తోంది?"

"ఏం పాలోగాని, పొద్దుగులో చెయ్యి పెడితే చాలు, తన్నుతోంది."

"అయితే మీ గేదె పరమ పతివ్రత అన్నమాట!"

—ప్రఫుల్ల చంద్ర, కాకినాడ.

---

ఒకతను : (పాట వింటూ) సార్, ఆ శేష్ మహల్‌లో ఒకసారి "ఖుషీ ఖుషీగా వుంది" అని, మరోసారి "ఓ దేవా నా మొర వినవా" అని రికార్డులు వేస్తారేమిటండీ?

ప్రక్కతను :- అదా! కలక్షన్ ఉన్నప్పుడు "ఖుషీ ఖుషీగా వుంది." అని, కలెక్షన్ లేనప్పుడు "ఓ దేవా నా మొర వినవా." అని వేస్తూవుండాలి.

—గోలి అప్పారావు, రెడ్డిపల్లి.


---

ఇనస్పెక్టర్ :- ఏమయ్యా! యీ 'ఎమర్జెన్సీ' సమయంలో కూడా కన్నూ మిన్నూ కానకుండా ఓవర్ టేక్ చేస్తున్నావట?

అతను :- నాకూ 'ఎమర్జెన్సీగానే' వుంది సార్....

ఇనస్పెక్టర్ :- షటప్.

అతను :- (రెండు వ్రేళ్లు చూపిస్తూ) నన్ను నమ్మండి సార్!



చేయడం దాని స్వభావమని సురేఖకు తెలుసు. అయితే వాటిని కత్తిరించడ మెలాగా అన్న విషయం మాత్రం ఆమెకు అవగాహన కాలేదు. ఎందుకంటే ఈ దశలో బదనికను కత్తిరిస్తే పూల తీగెలకే దెబ్బ తగిలే ప్రమాదం లేకపోలేదు.

బయట స్కూటర్ ఆగినశబ్దం. సురేఖ లేచి నిలబడింది. రత్నాకరం గేటు త్రోసుకొని లోపలికి వచ్చాడు. బండిని వరండాలోకి ఎక్కించి తాళం వేశాడు. "ఏం చేస్తున్నావోయ్" పరామర్శగా సురేఖను పలకరిస్తూనే లోనికివెళ్ళి టెర్లిన్ దుస్తులూ పైతీసి హాంగర్సకు తగిలించాడు.

"అబ్బబ్బ! ఈ వర్కుతో ఒకటే తలనొప్పిపట్టుకుంటున్నది సురేఖా! ముష్టి డబ్బులు రాకపోతే పోయె కానీ ఓవర్ టైం చేయలేను."

సురేఖ లేచి లోపలికి వచ్చింది. లైట్ వేసి, గాస్ స్టౌ ఆన్ చేసి, వండిన కూరలు దానిమీద పెట్టింది.

భర్త ఆఫీసు విషయాలగూర్చి, వాళ్ళు చెయ్యబోయే స్ట్రైక్ గూర్చి ఏవేవో సంగతులు చెపుతున్నాడు.

సురేఖ అన్నీ పరధ్యానంగా వింటున్నది.

"స్ట్రైక్ చెయ్యవలసిన అవశ్య

కత గూర్చి నేను అందరినీ ఒప్పించాను. కాని పద్మ మాత్రం చెయ్య నంటున్నది. నచ్చజెప్పాము. వినలేదు. నలుగురితో కో-ఆపరేట్ చేయకపోయినావా, చూచుకోమని బెదిరించాను. దెబ్బకు లొంగిపోయింది.

"అలా బలవంతం చెయ్య వచ్చునా ఇష్టం లేనివాళ్ళను?"

"యూనియన్ అంటే ఏమిటోయ్ మరి, అంతా ఒకే కట్టుగా వుండాలి-పైగా దీనివల్ల ఆమెకేమీ లాభంలేదనుకొన్నావా? — మరి ఎందుకు పైకీ నటన? తనొక్కతే

## ఓహో! అదా సంగతి?

ఒకడు :- మూడో ప్రపంచయుద్ధం ఎప్పుడు వస్తుందంటారు?
మరొకడు :- మా ఇంట్లో గ్యాస్ అయిపోయినప్పుడు.

—డి. మోహనరావు, నూజివీడు.

విలేఖరి :- మీరు ఫలానా హీరోతో ప్రతి ఏటా ఓ చిత్రం నిర్మిస్తారని ప్రకటించారు. ఆ హీరో అంటే మీకు అంత అభిమానమా?

నిర్మాత :- లేదు, ప్రస్తుత చిత్రానికి కాల్‌షీట్లు సక్రమంగా ఇస్తాడని....

—వడ్డాది సత్యప్రసాద్, విశాఖపట్నం.

కొడుకు :- నాన్నా! రేపటి నుంచి మీరు నేను చెప్పినట్లే వినాలి. నిలబడమంటే నిలబడాలి, పొమ్మంటే పోవాలి. తెలిసిందా?


తండ్రి :- ఏమన్నావ్! వొళ్లు ఏమన్నా తీటగా వుందట్రా?

కొడుకు:- కోప్పడకు నాన్నా. నువ్వు డ్రైవ్ చేస్తున్న బస్సుకే నన్ను కండక్టరుగా వేశారు.

—వి. చంద్రశేఖర్, విజయవాడ-4

హోటల్‌లో ఒక వ్యక్తి కాఫీకి ఆర్డరు ఇచ్చాడు. కాఫీ తెచ్చిన తర్వాత రుచిచూసి పంచదార తెమ్మని సర్వర్‌కు చెప్పాడు. సర్వర్ పంచదారను కాస్త ఆలస్యంగా తెచ్చాడు. అంతలో ఆ వ్యక్తి కాఫీ త్రాగేశాడు. అయినా తెచ్చిన పంచదారను తిని క్రింద దొర్లటం ప్రారంభించాడు. చుట్టూవున్న వాళ్లు గుమిగూడి కారణం అడగగా, అతనిలా చెప్పాడు. "ముందు కాఫీ త్రాగాను. తరువాత పంచదార తిన్నాను. రెండూ కలవాలని ఇలా దొర్లుతున్నా"

—ఇ. గోవిందు, ఆదోని.



మంచిదని లోకంలో పేరు తెచ్చు కోవాలనా?—"

"ఈ లోక స్వభావం అంతే నండీ. ఎవరో బలిదానం చేస్తారు-దాని ఫలితం వేరే మరెవరో అనుభ విస్తారు....రండి కూర చల్లారి పోతుంది"

"నాజేబులో చిన్నపిల్స్ పేకెట్ వుంటుంది తెచ్చిపెట్టు — భోజనా నికి ముందు వేసుకోవాలవి"

సురేఖ రత్నాకరం కోటు జేబులోనుండి పేకెట్ తీసి అందులో నుండి పిల్స్ తెచ్చి భర్తకిచ్చింది—

వాటిని మింగి రత్నాకరం భోజ నానికి ఉపక్రమించాడు.

'మీకీసంగతి తెలుసునా?'

'ఏమిటి'

'మన సన్నజాజి పందిరికి బద నిక పట్టుకుంది'

'అలాగా....' పెద్ద ఆసక్తి కనపరచకుండా అన్నాడు రత్నా కరం—

'అదేమిటండీ! నేనెంతో శ్రద్ధగా చెపితే అలా చప్పరిస్తారు?'

'ఏమంత పెద్ద నేషనల్ ఇంపా ర్టెన్స్‌కల విషయం సురేఖా!'

'దీనికి జాతీయ ప్రాముఖ్యమూ, అంతర్జాతీయ ప్రాముఖ్యమూ ఉందో లేదో నాకు తెలియదుకావి నాకుమాత్రం ఎంతో ముఖ్యమైన విషయం. ఎంతో ప్రేమతో పెంచిన చెట్టుకు బదనిక అల్లుకుంటే చూస్తూ ఊరుకోమంటారా?'

'ఊరుకోమనలేదు-నీవు ఊరు

కోపనీ నాకు తెలుసు — వృక్ష శాస్త్రంలో ఆరితేరిన దానివి కదా— నీవే చెయ్యి దానికేదో"

"చేస్తాను.... అలాగని మీకు చెప్పడం కూడా తప్పేనంటారా మాటవరసకు" కోపంగా అంది సురేఖ—

"అదేమిటి సురేఖా! ఇంతచిన్న విషయానికి అంత సీరియస్‌గా అయిపోయినావు—"

"అవునండీ! మీకది చిన్న విషయమే, కాని అది నా స్వంత విషయం-నా కిష్టమైన సన్నజాజి పందిరి విషయం-దీనిని నిర్లక్ష్యం

---

## ఓహో! అదా సంగతి?

ఒకరు :- ఏమిటండీ, శెట్టిగారూ! ఒక్కసారిగా అంత చిల్లర మనియార్డర్ చేస్తున్నారు.

శెట్టి :- మావాడు బరంపురంలో చిల్లరకి ఇబ్బంది పడుతున్నాడంటేనూ, చిల్లరంతా పోగుచేసి పంపిస్తున్నా.

—అంగర కృష్ణారావు, విశాఖపట్నం

---

అనసూయ:- ఏమే. మన వ్యభిచార వృత్తి దోషమంటావా?

సావిత్రి:- ఎవరు చెప్పారే? మన వృత్తివల్ల ఎంతో బ్లాక్ మనీ చలామణిలోకి వస్తోంది.

1.వ దొంగ:- నిన్ననే ఈ వృత్తిలోకి వచ్చావుగదా! అప్పుడే లక్ష రూపాయలు ఎలా కాజేశావ్?

2.వ దొంగ:- అంతగా ఆశ్చర్యపడకు. లక్ష రూపాయలు ప్రైజు గల లాటరీ టిక్కెట్టు పిక్‌పాకెట్ చేశాను. అంతే!

—ఎం. సుబ్బారావు. ఒంగోలు.


---

సిస్టర్:- డాక్టర్! యీ పేషెంట్ హార్ట్ కండీషన్ చాలా వీక్‌గా వుంది....

డాక్టర్:- ఐ సీ....

పేషెంట్:- ఏమిటండీ చూసేది నా బొంద. వచ్చిన ప్రతి డాక్టరూ టెస్ట్ కోసమని చెప్పి సుత్తి పట్టుకొని గుండెలమీద బాదుతూ వుంటే వీక్‌గా వుండకేం చేస్తుంది?....

—వడ్డాది సత్యప్రసాద్, విశాఖపట్నం.



"మనం భోజనం చేసి నాలుగు రోజులయింది. నాదగ్గర మన- మునిగిపోయిన ఓడ తాలూకు బిల్లు కాగితం ఒకటి వుంది- చెరి సగం తిందామా?"

చేయడం ద్వారా నా మీద మీ కెంత ప్రేమ వుందో ఇట్టే ప్రదర్శించు కొంటున్నారు"

రత్నాకరానికి ఆశ్చర్యం కలిగింది-ఈ ఆడవాళ్ళకు ఎప్పుడు ఎందుకు కోపం వస్తుందో ఎవరికీ తెలియదు.సన్నజాజి పందిరికి బదనిక పట్టింది - అందుకు తనేం చేస్తాడు? ఇంత మాత్రానికే సురేఖ రెచ్చిపోవలసిన అవసర మేమిటో ఎంత ఆలోచించినా బోధపడటం లేదు-ఇంతకూ తాను పెళ్ళిచేసుకుంది సురేఖనా లేక షెహనాయ్ గారి సన్నజాజి పందిరినా?

"సురేఖా! ఇవ్వాళ నీ మనస్సెందుకో బాగున్నట్లు లేదు—"

"అవును - అబద్ధాలకోర్లతో కాపురం చేస్తే మనస్సు ఎలా బాగుంటుంది"

"ఏమిటి నువ్వనేది-ఎవరు అబద్ధాలకోరు—"

"శ్రీ వారే!"

"ఏమబద్ధమాడాను—"

"సినిమానుంచి వస్తూ ఆఫీసు నుంచి వచ్చానని చెప్పడం"

రెండు సినిమా టిక్కెట్టు ముక్కలు డైనింగ్ టేబిల్ మీద పడేసింది.

రత్నాకరం ఫక్కున నవ్వాడు. "ఇంతకీ ఈ పూట ఆఫీసునుంచే నేను ఇంటికి వచ్చాననీ సినిమాకు పోలేదనీ నీతో ఎప్పుడన్నానుట?"

"మీరు మాట కచ్చేరీ చాలా అందంగా చెయ్యగలరండీ—"

సురేఖ ఏడుస్తూ డైనింగ్ హాలు లోంచి వెళ్ళిపోయింది—

రత్నాకరం దిగ్భ్రాంతుడైనాడు.

సన్నజాజి పందిరి విషయం సురేఖను ఇంత బాధ పెడుతుందని అతడు కలలో కూడా ఊహించ లేదు. సగం తిన్న ప్లేట్లో చెయ్యి కడుక్కొని లేచి టార్చిలైట్ తీసు

## కాలం తగలబడి పోతున్న తీరు

కొడుకు:- అమ్మా! 'సన్యాసి' సిన్మా చూడాలని వుంది.

తల్లి:- "ఎందుకూ.... రేపు అక్కకి పెళ్ళిచేస్తే నాన్నగార్నే చూడొచ్చుగా!"

---

ఆవిడ:- మా ఆయనకి నా మీద ఎంత ప్రేమనుకున్నావు! రాత్రుళ్ళు ఆలస్యంగా వస్తే, నా నిద్ర చెడిపోతుందని తనే అన్నం వడ్డించుకొని తింటారు.

ఈవిడ:- ఆ మాటకొస్తే మా ఆయనైతే తలుపులైనా తట్టకుండా గుమ్మం ముందే పడుకొని, ఉదయం నేను తలుపు తీస్తే లోపలికి వస్తారు.

—ఆరుపల్లి, ఖర్గపూర్.

---

స్కూల్లో పాఠాలు సరిగా చెప్పడంలేదని ఓ తల్లి తన కూతురుని ఆ మేష్టారి వద్దకే ప్రయివేటుకి పంపింది. ఓ వారం రోజులు గడిచాక, ఆ తల్లి "స్కూలుకీ ప్రయివేటుకి తేడా ఏం కనిపించిందని" కూతుర్ని అడిగింది. ఆ అమ్మాయి కాస్సేపు ఆలోచించి, "స్కూల్లో అయితే మేష్టారికోసం మేం ఎదురు చూస్తూ కూచుంటాం. ప్రయివేటులో అయితే మేష్టారు మా కోసం ఎదురు చూస్తూ ఉంటారు." అన్నది.

—ప్రఫుల్లచంద్ర, కాకినాడ


---

తండ్రి: (భోజనం చేస్తూ) బాబూ కొంచెం మంచినీళ్ళు తేరా.

కొడుకు: తేలేను నాన్నా. కావాలంటే నువ్వే తెచ్చుకో.

తండ్రి: వెధవా! పొగరెక్కిందిరా? రెండు తగలనిస్తే.... (అని కర్ర పట్టుకొని లేచాడు)

కొడుకు: ఏలాగూ లేచావు. ఆ చేత్తోనే నీళ్ళు తెచ్చుకో నాన్నా!




కొని పందిరి దగ్గరికి వెళ్ళాడు. జాగ్రత్తగా పరిశీలించాడు. బదనిక బటానీ తీగెలను బాగా ఆక్రమించింది. పందిరిపైకి పాకుతున్నది.

"సురేఖా! చెట్టునిండా పూలు వుండేవి ఏమైనాయి?"

సురేఖ జవాబు చెప్పలేదు.

రత్నాకరం లోపలికి వెళ్ళి టార్చిలైట్ రేడియో టేబిల్ మీద పెట్టి అన్నాడు—

"అదేమంత పెద్ద సమస్య కాదు సురేఖా! అవింకా బాగా వ్యాపించలేదు - రేపే వాటిని కట్ చెయ్యవచ్చులే."

సురేఖ అటు మొఖం పెట్టుకొని పడుకుంది—

బాగా కోపం వచ్చిందనడానికి సంకేతం అది!

ఇప్పుడు పలకరించడ మెందుకని మాట్లాడకుండా తన ఫైల్స్ ముందేసుకుని కూర్చున్నాడు—

సన్నజాజి పందిరంటే సురేఖకెంత ఇష్టమో తనకు తెలియనిది కాదు.

అది గమనించి కూడా ఆమె దాన్ని గూర్చి చెపుతూంటే తానెందుకు నిర్లక్ష్యం ప్రదర్శించాలి?

ఇకనుంచీ ఆమెకన్నా ఎక్కువ శ్రద్ధ తానే చూపిస్తే సరి.ఇంక అసంతృప్తి ఎందుకు కలుగుతుంది?

రత్నాకరం క్రమంగా ఫైల్స్‌లో మునిగిపోయాడు....

ఒక రాత్రప్పుడు సురేఖకు మెలకువ వచ్చింది. లేచి చూచింది. డ్రాయింగ్ రూంలో లైటు వెలుగుతున్నది.

లేచి వెళ్లింది— భర్త కాగితాలలో మునిగిపోయి వున్నాడు. టైంపీస్ వైపు చూచింది.

---

## కాలం తగలబడి పోతున్న తీరు

మిత్రుడు: ఒరే, మీ నాన్నగా రేమిచేస్తున్నార్రా?
కుర్రాడు: వంట చేస్తున్నారు.
మిత్రుడు: మరి అమ్మగారో?
కుర్రాడు: శౌరం చేయించుకొంటున్నారు.

---

విద్యార్థి: మాష్టారూ! శ్రమ విభజన అంటే ఏమిటండీ?

ఉపాధ్యాయుడు: ఒక పనిని నలుగురు పంచుకొని చెయ్యడం. ఉదాహరణకి మా ఇంట్లో మా ఆవిడ వంటచేస్తే, నేను బట్టలు వుతుకుతాను. ఆవిడ పేపరు చదివితే నేను పిల్లల్ని ఎత్తుకుంటాను.

—గోలి అప్పారావు, రెడ్డిపల్లి.

---

తాత: సార్, మీ ఆఫీసులో మా మనవడు పనిచేస్తున్నాడు. వాడితో రెండు నిమిషాలు మాట్లాడాలి.

మేనేజర్: అరే! మీ మనవడు మీ అంత్యక్రియలకని రెండు రోజులు సెలవు పెట్టి వెళ్ళాడే! —కె. శంకర్‌రావు, ఆదోని.

---

"అమ్మా! నాన్నగారు మండిపడుతున్నారు!"


"అలానా? ఐతే పొయ్యి ఆర్పేయ్, అనవసరంగా కట్టెలు దండుగ!"

---

తల్లి: (పదేళ్ళ కూతురుతో) రాధా! ఎక్కడ చచ్చావే, పనిలో కాస్త సాయం చెయ్యకుండా?....ఏం పిల్లలో, ఈ కాలంలో 20 ఏళ్ళు వచ్చినా పాపలే! దాని వయస్సప్పుడు పెళ్ళయి సంసారం చేస్తూ నేను పిల్లల్ని కూడా కన్నాను.

కూతురు: ఎందుకే అలా అరుస్తావు? పని చెయ్యాలంటే బద్ధకంగాని, పెళ్ళి చేస్తే సంసారం చేస్తూ పిల్లల్ని కననన్నానా?

—ఎ. మమత, హైద్రాబాద్-20



"క్షమించండి అయ్యగారూ! మీరు ఉన్నట్టుండి తలుపులు తోస్తారని నాకు తెలీదండి. అంతే!"....

ఒంటిగంట!

'ఇంకా మీరు పడుకోలేదా?'

"కాదు సురేఖా — కొన్ని అర్జంటు కాగితాలు చూస్తున్నాను- రేపు డైరక్టర్ వస్తున్నాడు. ఈ పద్మ ఎకౌంట్సులో తేడాలు వచ్చాయి."

సురేఖ మెల్లగా వెళ్ళి రత్నాకరం చేతిలోని పెన్ గుంజుకొని అన్నది "డైరక్టర్ ఉన్న ఉద్యోగాన్ని పీకెయ్యడు- మిమ్మల్ని రేపే ఏజెంటుగా ప్రమోట్ చెయ్యనూ చెయ్యడు. ఆ కాగితాలేవో ఉదయం చూసుకోవచ్చు. పడుకోండి ముందు." ఫైలుతీసి అవతలికి విసిరేసింది.

రత్నాకరం మారు మాట్లాడకుండా లైట్ ఆఫ్‌చేసి అవలిస్తూ వెళ్ళి పడుకున్నాడు.

పడుకున్నాడే కాని నిద్ర పట్టలేదు.

అంకెలూ, అక్షరాలూ, ఫైళ్ళూ కళ్ళల్లోనే తిరుగుతున్నాయి. ఆఫీసూ, అందులోనీ మనుషులూ కళ్ల ఎదుట నిలుచున్నారు.

రాబోయే డైరక్టర్ అప్పుడే వచ్చేసినట్లు, ఏవో ప్రశ్నలు వేస్తూన్నట్లు అనిపిస్తుంది.

పక్కపై అటూ ఇటూ దొర్లాడు. కాని నిద్ర మాత్రం రాలేదు.

లేచి, లైటువేసి కూజాలోంచి

ఓ గ్లాసు మంచినీళ్ళు తీసుకొని తాగాడు.

గ్లాసు టేబిల్‌పైన పెట్టి తిరిగి చూశాడు.

సురేఖ కళ్లు తెరుచుకొనే వుంది.

గడియారం వైపు చూచాడు.

తెల్లవారు జాము మూడు గంటలు.

"సురేఖా!"

"ఊఁ—"

"ఇంకా నిద్రపోలేదా?"

"లేదు—"

"ఎందుకని?"

"ఆలోచిస్తూ వున్నాను."

## కాలం తగలబడి పోతున్న తీరు

శ్మసానంలో ఒకావిడ తన భర్త సమాధి దగ్గర కూర్చొని విసనకర్రతో విసురుతూవున్నది.

అటుగా పోతున్న ఒకాయన ఆమె చేస్తున్న పని చూసి ఆమెతో—

అతడు: అమ్మా! నీకు మీ ఆయనమీద చాలా ప్రేమ వున్నట్లుందే?

ఆమె: అబ్బే. అదేమీ లేదు. నా సమాధి ఆరేవరకైనా మరో పెళ్ళి చేసుకోవద్దని మా ఆయన చివరి కోరిక. అందుకని ఇది తొందరగా ఆరటానికి ఈ పని చేస్తున్నాను.

—కె. వి. రంగారావు, కందుకూరు

ఒకడు: 75లో మీకు అతి సంతోషకరం, అతి విచారకరం అయిన విషయాలు చెబుతారా?

మరొకడు: నా పెళ్ళాం లేచిపోవడం అతి సంతోషకరమైన విషయం.

ఒకడు: అదేమిటి?

మరొకడు: దానికి విషం పెట్టి చంపేద్దామనుకున్నా ఆ అవసరం రాలేదు.

ఒకడు: మరి అతి విచారకరమైన విషయం?

మరొకడు: అప్పటిదాకా ప్రేమించిన ప్రియురాలు యీ విషయం విని "ఛీ. నువ్వేం మగాడివి?" అని నాతో పెళ్ళికి అంగీకరించకపోవటం.

—డి. మోహనరావు, నూజివీడు

"ఏమిటీ?"

"జాజి పందిరి గూర్చి"

* * *

డైరక్టర్ వచ్చి వెళ్ళిపోయాడు. ఈలోపలే మళ్లీ మరో అరకిలో జాజిపూలు తీసుకొనిపోయి ఏజెంటు భార్యను సందర్శించుకుంది సురేఖ.

సురేఖ నుండి ఉచితంగా ఇంత ఆదరణా,ఇన్ని పూలూ తీసుకోవడం ఏజంటు భార్య లక్ష్మికీ ఏం నచ్చ లేదు.

ఏదైనా ప్రతిఫలం ముట్ట జెప్పా లనుకొంది.

అదే పరోక్షంగా అడిగింది కూడాను.

ఈ సమయం కోసమే ఎదురు చూస్తున్నది సురేఖ.

లక్ష్మితో తన భర్తను గూర్చి చెప్పింది.

లక్ష్మి చిరునవ్వు నవ్వింది.

"నాకీ సహాయం చేశారా, మా భార్యాభర్తల మిద్దరం మీ పేరు చెప్పుకొని దీపం వెలిగించు కొంటాము"

"అదేమిటి సురేఖా! అంత పెద్ద మాటలంటావు! మా ఆయన ద్వారా పైకి లెటర్ వ్రాయిస్తాను. డైరక్టర్‌కు కూడా సమయం చూచి చెప్పిస్తాను."

సురేఖ కృతజ్ఞతతో తలవంచు కొంది.

ఆమె కళ్లలో సన్నజాజులు విరి శాయి.

లక్ష్మి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రత్నాకరం విషయం భర్తకు చెప్పింది.

"నిజమే లక్ష్మీ! రత్నాకరం సమర్థవంతుడు. తప్పకుండా పైకి రావలసిన వాడు. డైరెక్టరుతో చెపుతాలే పరోక్షంగా" అన్నాడు.

అలాగే చేశాడు—

డైరెక్టర్ వచ్చి వెళ్లిపోయాడు.

ఓ పదిరోజులైన తర్వాత ఒక రోజు రాత్రి చాలా ఆగ్రహంగా ఇంటికి వచ్చాడు రత్నాకరం.

"సురేఖా! సురేఖా!" వస్తూనే గావుకేక పెట్టాడు.


సురేఖ నివ్వెరపోయింది భర్త కోపాన్ని చూచి.

"ఏమండీ అలా వున్నారు?"

"సాయంత్రం ఆరింటికి వచ్చాను నేనింటికి. నువ్వు తాళం వేసి ఎక్కడికి వెళ్ళావు?"

"మేనేజరు గారింటికి"

"ఆ దౌర్భాగ్యుడితో నీకేం పని. ఈసారి వాడి గుమ్మం తొక్కా వంటే చూడు విన్నేం చేస్తానో!"



"అమ్మో చెయ్యి వొదులు! నువ్వు చాలా బలంగా ఆరోగ్యంగా వున్నావని వొప్పుకుంటున్నాను!"

"ఏమయింది? అతను చాలా మంచివాడేనే"

"మంచి? వెధవ మంచి-నీకేం తెలుసు వాడిగూర్చి-ఉన్నంతకాలం మనుషులచేత నౌకరీ చేయించుకొని అక్కర తీరాక విస్తరాకులా పారేస్తాడు-"

"అదేమో నాకుతెలియదు. అతని గూర్చి నాకు తెలియ నక్కరలేదు కూడా. నేను వెళ్లింది లక్ష్మికోసం కాని లక్ష్మిపతి కోసంకాదుగా—" కోపంగానే జవాబు చెప్పింది సురేఖ.

"అఘోరించినట్లుంది నీతెలివి"

"అనవసరంగా నోరు పారేసుకోకండి — ఎందుకీ అర్థంలేని ఉక్రోషం"

రత్నాకరం రెచ్చిపోయాడు.


విజయ
అనుబంధ మాలిక
మార్చి నెల నవల
'శ్రీధర' రచన
ఛాయ

టేబిల్ మీద సన్నజాజి పూలదం డను విసిరి నేలకేసి కొట్టాడు.

"మీరేం చేస్తున్నారో మీకు తెలుసా?"

"— — —"

"మీకంత సన్నజాజు లంటే అసహ్యమైతే కత్తెరతో పందిరి మొదలు దగ్గరే కత్తిరించేస్తాను. వాడిపోతుంది." పెద్దగా ఏడ్చింది సురేఖ.

రత్నాకరం అన్నం తినకుండా బెడ్ రూంలోకివెళ్ళి దభీమని తలుపు వేసుకున్నాడు.

ఎందుకిలా అయినాడో సురేఖకు అర్థంకాలేదు.

అలగి, మర్నాడు తిండి మానే సింది.

రాత్రి కొంచెం పొద్దుపోయినాక లక్ష్మి వచ్చింది, సురేఖను చూడ డానికి.

మర్యాదగా వుండదని లేని ఓపిక కూడతీసుకొని ఓ కప్పుకాఫీ పెట్టి ఇచ్చింది సురేఖ.

"ఏం చేస్తున్నారు?" పరామర్శిం చింది లక్ష్మి.

"ఏం లేదండీ.... ఒక్కతెనే కూర్చున్నాను. ఓవర్ టైమ్ వుం దేమో, వారింకా ఇంటికి రాలేదు" అన్నది సురేఖ.

"లేదు వాళ్ళఆఫీసులో పద్మఅనే ఆమెకు ట్రాన్స్ఫర్ అయిందట. ఆమెకిచ్చే పార్టీ ఏదో వుందని మా వారూ రాత్రికి భోజనానికి రామ న్నారు. అందుకే ఇలా బయలు దేరి వచ్చేను-రండి అలా బయట కూర్చుందాము కాసేపు"

ఇరువురూ బయటకు వచ్చారు.

లక్ష్మి నేరుగా సన్నజాజి పం దిరి వైపుకు నడచింది. అనుస రించింది సురేఖ.

వరండాలోని లైటు సగం పం దిరి మీద పడుతున్నది.

లక్ష్మి కాసినిపూలు గిల్లుకుంది- సురేఖ మరికొన్ని గిల్లి లక్ష్మి చేతిలో పోసింది.

"మీ వారికి ఈ తోటపనులంటే పెద్ద ఇష్టంలేదా?" లక్ష్మి ప్రశ్నిం చింది.

"ఆయనకా శ్రద్ధవుంటే నాకింత శ్రమ ఎందుకండీ—ఈ పందిరికి పట్టిన బదనిక నంతా పీలైనంత తీసేశాను పగలంతా. ఆ తర్వాత కింద భాగాలు కొన్ని కత్తిరించి వేశాను."

"మీ పట్టుదల మెచ్చుకో దగింది" అభినందించింది లక్ష్మి.

కృతజ్ఞతతో తల వంచుకుంది సురేఖ.

ఆరుబయట మసక చీకట్లో ఆకాశంలోని చుక్కల్లా, తెల్లగా మెరుస్తున్నాయి పందిరిపై సన్న జాజులు సురేఖ ఆశల్లా!! *